విషయము నెం. 62 :

రి.క.నెం. 2395/91-83.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - శ్రీ మెసర్స్ మారుతి స్టోన్ క్రషర్ సర్వే నెం.245 మరియు 246 రేబాక గ్రామము - మరియు శ్రీ/మెసర్స్ శ్రీ వెంకట సాగి స్టోన్ క్రషర్ - సర్వే నెం.246/2 మరియు 247 రేబాక గ్రామము భూ ఉపయోగ మార్పు గురించి - కోరడమైనది.

---

ఎజెండా నోటు :

నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం వారు ఈ దిగువ నుదహరించిన పరిశ్రమలు స్థాపన కొరకు నుద్దేశించబడిన దరఖాస్తులను స్వీకరించి యున్నారు.

1. మారుతి స్టోన్ క్రషర్ : ఇది సర్వే నెం.245 మరియు 246 రేబాక గ్రామము నందు అనకాపల్లి మండలములో 50 హెచ్.పి.మోటారు స్థాపన కొరకు పెట్టియున్నారు.

2. శ్రీ వెంకట సాగి స్టోన్ క్రషర్. : ఇది సర్వే నెం.246/2 మరియు 247 రేబాక గ్రామము నందు అనకాపల్లి మండలములో 50 హెచ్.పి.మోటారు స్థాపన కొరకు పెట్టి యున్నారు.

పైన తెల్పిన రెండు క్రషర్లు యొక్క స్థలములు అనకాపల్లి నుండి గుడి జంక్షను నుండి 7 నుండి 8 కి॥మీ॥ దూరములో యున్నది. యిది సబ్బవరం రోడ్డు గుండా 30అడుగుల రోడ్డు చింతలగ్రహారము వెళ్ళు పోవు దారిలో గలదు. మాష్టరుప్లాను ప్రకారం, పైన చెప్పిన స్థలం యొక్క భూ ఉపయోగము వ్యవసాయయోగ్యము, మరియు 50 హెచ్.పి.మోటార్లు స్థాపనకు డవలప్మెంటు కంట్రోలు రెగులేషన్లు ప్రకారము అనుమతి యివ్వరాదు.

చుట్టుప్రక్కల యున్న భూములన్నీ మెట్టు భూములు, యివి జీడి చెట్లు, తాటి చెట్లుతో కూడుకొని యున్నవి. దీనికి దగ్గరగా నివాస గ్రామములు లేవు. వ్యవసాయ భూములుకూడా దీనికి దగ్గరలో లేవు. దీనికి దగ్గరలో 3 స్టోను క్రషరు రెండు కిలోమీటర్ల దూరములో యున్నవి.

యిందుకు ప్రతిపాదించిన ప్లాన్లు భూ ఉపయోగము మినహా మిగిలినవన్నియూ డవలప్మెంటు కంట్రోలు రెగులేషన్ల ప్రకారం ఆమోదించబడినవి.

పైన ప్రతిపాదించిన స్టోన్‌క్రషర్లుయొక్క యజమానులకు 2 సంవత్సరములు వరకు తాత్కాలిక అనుమతిని యిచ్చుటకుగాను, మరియు భూ ఉపయోగ మార్పు కోసం అనగా వ్యవసాయయోగ్యం నుండి పరిశ్రమ స్థాపనకు అనువుగ మార్చుటకు ప్రభుత్వం వారి అనుమతి కోసం సిఫారసు చేయుమని నగరాభివృద్ధి సంస్థను కోరడమైనది.

